## Hum Tum - by Kunal Kohli

Back

| | |
|---|---|
| Language | : Hindi |
| Music Director | : Jatin-Lalit |
| Lyric Writer(s) | : Prasoon Joshi |
| Singers | : Shaan, Alka Yagnik, Babul Supriyo, Udit Narayan, Sonu Nigam, Sadhna Sargam, Rishi Rich featuring Veronica, Juggy D |
| Actors | : Saif Ali Khan, Rani Mukherjee |
| Director | : Kunal Kohli |
| Reviewer | : SKU |

హాలీవుడ్ హిట్ "When Harry Met Sally" కి ఫ్రీమేక్ చిత్రం "Hum Tum". దీనికి దర్శకత్వం "Mujhse Dosti Karoge" చిత్రానికి దర్శకత్వం వహించిన కునాల్ కోహ్లీ. దర్శకుడి మొదటి చిత్రం ఫ్లాప్ అయింది. విజయాలతో వుత్సాహం గా వున్న రాణీ ముఖర్జీ, సైఫ్ ఆలీ ఖాన్ ల కాంబినేషన్ లో వస్తున్న ఈ చిత్రం మరి సైఫ్ ని సోలో హీరో గా నిలబెడుతుందెమో చూడాలి! దీనికి సంగీతం జతిన్-లలిత్. ఈ ద్వయం ఈ మధ్య కాలం లో అంత పెద్ద హిట్ ఏదీ ఇవ్వలేకపోయారు. దీనిలో పాటలు వీరి పాత పాటల పంథా లోనే సాగాయి. రొమాంటిక్ కామెడీ కనుక మరీ ఎక్కువ ప్రయోగాలు చేసే అవకాశం కూడా లేదు! మొత్తానికి వింటే, పాటలు బాగానే వున్నట్టు అనిపించాయి. తెర పై మరి వాటి చిత్రీకరణ బట్టి ఈ పాటల ప్రాచుర్యం ఆధారపడి వుంటుంది!




### Ladki Kyon

ఈ పాట ని పాడింది అల్కా యాగ్నిక్, షాన్. అమ్మాయి, అబ్బాయి ఒకళ్ళని ఒకళ్ళు ఏడిపించుకుంటూ, విమర్శించుకుంటూ వాదోపవాదాలు లాగ సాగే పాట. చక్కటి గిటార్ బిట్స్ తో సాగే ఈ పాట మొదట్లోనే షాన్ అల్లరి స్వరం తో ఆకట్టుకుంటుంది. దీనిలో మధ్య లో వచ్చే సైఫ్ ఆలీ ఖాన్, రాణీ ముఖర్జీ ల స్వరాలు పాట కి మరింత అందం చేకూరుస్తాయి. కాకపోతే, రాణీ స్వరానికీ, అల్కా యాగ్నిక్ స్వరానికి అస్సలు పోలిక లేదు! మాటల్లో ఒక స్వరం, పాటలో ఒక స్వరం కొంచెం పొంతన కుదరనట్టు అనిపించింది. అల్కా కూడా అల్లరిగా పాడారు. రాణీ స్వరం నచ్చని వాళ్ళకి ఈ పాట లో మధ్యలో వచ్చే రాణీ స్వరం చాలా చిరాకు తెప్పించచ్చు. కానీ, నాకు రాణీ స్వరం సెక్సీ గా అనిపిస్తుంది. కనుక, నాకయితే నచ్చింది. సైఫ్, షాన్ ల స్వరాలు చాలా బాగా కలిసాయి. ఇంక ప్రసూన్ జోషి లిరిక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాలి.. పాట వింటూ మీ పెదాల పై ఒక చిరునవ్వు మెరిసింది అంటే కారణం మరి ఆయన రాసిన లిరిక్స్ కూడా!! (9/10)

### Chak De

దీనిని పాడింది సోనూ నిగమ్, సాధనా సర్గమ్. రేసీ బీట్ తో సాగే ఈ పాట కి సాధనా సర్గమ్ ని తీసుకోవటం నాకు ఆశ్చర్యం కలిగించింది. అంటే, ఆవిడ ఈ తరహా పాటలు పాడలేరని కాదు.. ఆవిడ ప్రతిభ ని ఈ తరహా పాటలతో వేస్ట్ చేస్తున్నారని అనిపించింది. అంటే, ఆవిడ ఇలా హై పిచ్ లో పాడే పాటలని పాడటానికి కొంచెం ఇబ్బంది పడతారు అనిపిస్తుంది నాకు. సాఫ్ట్ పాటలు ఆవిడ చాలా బాగా పాడతారు.. వాటి విషయం లో ఈవిడని పక్కన పెట్టి, ఇలాంటి పాటలు ఇవ్వటం ఆ గాయని పట్ల అన్యాయం అనిపిస్తుంది. పైగా, ఆవిడ కేవలం ఆఖరున కొద్ది లైన్లు మినహా పెద్దగా ఏమీ పాడలేదు కూడా ఈ పాట లో! సోనూ నిగమ్ హుషారుగా పాడారు. హీరో గారి పరిచయం పాట అనుకుంటా. కనుక

జీపిత సత్యాలు బోధిస్తున్నారు అయ్యగారు! లిరిక్స్ గురించి పెద్దగా చెప్పుకోవటానికి ఏమీ ప్రత్యేకత లేదు. (7/10)

## Hum Tum

దీనిని పాడింది అల్కా యాగ్నిక్, బాబుల్ సుప్రియో. సాఫ్ట్ రొమాంటిక్ మెలొడీ. బాబుల్ సుప్రియో కుమార్ సానూ కి చీప్ ఇమిటేషన్ అనిపించింది. కుమార్ సానూ ని భరించటమే కొన్ని సార్లు కష్టం.. ఆయన గారి ఇమిటేషన్ ని కూడా భరించాలి అంటే.. మరి.. ఇంక చెప్పేది ఏముంది? అల్కా యాగ్నిక్, బాబుల్ ఇద్దరూ బాగా ఫీల్ అయిపోతూ పాడారు ఈ పాటని. ఈ పాట లో రొమాన్స్ కన్నా, గాయనీ గాయకుల ఫీలింగ్ ఎక్కువ క(పి)నిపిస్తుంది. పాట ఈ పరిస్థితిలో వుంటే.. కొంచెం చిరాకు వేస్తుంది. ట్యూన్ బానే వుంది. రాతలు గురించి చెప్పాలంటే.. రొటీన్ రొమాంటిక్ పాటలకి సమీర్ గారు రాసే టైపు లిరిక్స్ నే ఇక్కడ ప్రసూన్ జోషి రాసారు. పదాలు ప్రయోగం లో ఎక్కడా కొత్తదనం లేదు. (6/10)

## Gore Gore

దీనిని పాడింది అల్కా యాగ్నిక్. చెప్పొద్దూ.. ఈ హిందీ పాటల్లో "గోరి, చోరీ, ఛోరీ" వంటి పదాలు పింటుంటే.. వీళ్ళకి ఇంతకన్నా వేరే మాటలు రావా? అనిపిస్తుంది! రొటీన్ మాటలు కలిపేసి వండిన పాట. "పెళ్ళి చేసుకోను చేసుకోను" అంటూనే ఆడపిల్లల వెనకాల తిరిగే అబ్బాయిల గురించి చెప్పే పాట ఇది. అల్కా పాడిన పిధానం బాగుంది. ట్యూన్ లో ఏమీ ప్రత్యేకత లేదు. (7/10)

## Yaara Yaara

దీనిని పాడింది అల్కా యాగ్నిక్, ఉదిత్ నారాయణ్. హుషారుగా సాగే డ్యూయెట్. ఎప్పుడో, ఎక్కడో పిన్నట్టు అనిపించింది నాకు. అల్కా, ఉదిత్ బాగా పాడారు. ముఖ్యం గా ఉదిత్ తన దైన చార్మ్ తో పాడారు దీనిని. ఈ పాటని నిలబెట్టాలంటే, మరి అదే నిలబెట్టాలి! బీట్, ట్యూన్ లలో ఏమీ కొత్తదనం లేదు. రచయిత రాతల్లో కూడా ఏమీ కొత్తదనం లేదు. ఎదో ఫ ల్లర్ పాట లా అనిపిస్తుంది. తెర పై చూస్తానికి బాగుంటే తప్ప.. మరి "మరో పాట" లా మిగిలిపోవచ్చు. అబ్బాయి, అమ్మాయి తమ ప్రేమని తెలుకునే పాట. (6/10)

## U n I (Mere Dil Vich Hum Tum)

దీనిని పాడింది Veronica, Juggy D. దీనిని సంగీతం Richi Rich. ఈ పాటని పింటే Love Don't Cost A Thing (J.Lo) పాట గుర్తొచ్చింది. కాస్త పంజాబీ బీట్ కలిపేసి, మన మీదకి వదిలారు. ఇంగ్లీష్ మాతృక ని గుర్తు పట్టడానికి తెగ ప్రయత్నించాను ఆఖరికి ఒక స్నేహితుడిని ఇబ్బంది పెడితే ఆయన చెప్పారు! పిశేషం ఏమిటంటే, మన తెలుగు సంగీత దర్శకులు వీరి కన్నా ఒక అడుగు ముందు వున్నారు. మహేష్ చిత్రం "బాబీ" లో ఎప్పుడో మన వాళ్ళు ఈ పాటని ఎత్తేసారు! ఇంతకీ, ఆ ఒరిజినల్ పిషయం కొంత సేపు మర్చిపోయి ఈ వండిన పాట ని పింటే, గాయనీ గాయకుల స్వరాలు, బీట్ తో పాట బానే వున్నట్టు అనిపిస్తుంది. నైట్ క్లబ్ లలో ఈ పాట బాగా ప్రాచుర్యం పొందచ్చు! (8/10)